క్లుప్తంగా

గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల పరిశీలన



రహదారి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

దేవరపల్లి: ఖమ్మం నుంచి దేవరపల్లి వరకూ జరుగుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పరిశీలించారు. 162 కిలోమీటర్ల పొడవు, 70 మీటర్ల వెడల్పున నాలుగు లైన్లతో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం మట్టి రోడ్డు, కల్వర్టుల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రూ.4609 కోట్ల వ్యయంతో ఈ రహదారి పనులను చేపట్టినట్టు ఎమ్మెల్యే తెలిపారు. రెండేళ్లలో నిర్మాణం పూర్తవుతుందన్నారు.

కార్మిక విభాగ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కాంతారావు

నల్లజర్ల: పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి జోన్–2 ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నల్లజర్లకు చెందిన పిల్లి కాంతారావు ఎంపికయ్యారు. ఈ మేరకు నేషనల్ అధ్యక్షుడు జేబీ రాజు, కన్వీనర్ శివ భాగ్యారావు ఉత్తర్వులు జారీ చేసినట్టు కాంతారావు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారీలను ఒకే వేదికపై తీసుకువచ్చి బీసీ సీఎంను చేసేలా పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి త్వరలో రాజకీయ పార్టీగా రూపుదిద్దుకుంటోందని చెప్పారు. 5లక్షల జనాభా ఉన్న ప్రతి కులానికి అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉండాలన్నదే అసెంబ్లీ స్థాయిలో త్వరలో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.

సుస్థిర జీవనోపాధికి శిక్షణ



డ్వాక్రా సంఘ ప్రతినిధులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

నల్లజర్ల: డ్వాక్రా మహిళలు సుస్థిర జీవనోపాధి పొందడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై మండలంలోని గ్రామ సంఘ ప్రతినిధులకు వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ గ్రామ జీవనోపాధుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుంది. మహిళల కుటుంబాల అభివృద్ధే లక్ష్యంగా నల్లజర్ల, పెరవలి, కొవ్వూరు, సీతానగరం, దేవరపల్లి మండలాల్లో ఈ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయగా ముందుగా నల్లజర్లలో ప్రారంభించారు. ఆర్థికంగా ఎదగడానికి ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని రీసోర్సు పర్సన్ ఏపీఎం నాగేశ్వరావు తెలిపారు. కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మాలినీ, జ్యోతి పాల్గొన్నారు.

నేడు అచ్చన్నపాలెంలో గడపగడపకూ..

దేవరపల్లి: అచ్చన్నపాలెంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలిపారు. మండలంలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, నాయకులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

45 మంది బైండోవర్

ఉండ్రాజవరం: మండలంలో 48 మందిని బైండోవర్ చేసినట్టు ఎస్సై కె.రామారావు తెలిపారు. వారిని గురువారం తహసీల్దార్ జి.కనకరాజు వద్ద హాజరుపరిచినట్టు ఆయన తెలిపారు. రానున్న సంక్రాంతి సందర్భంగా ఎంటువంటి జూద క్రీడల్లో పాల్గొనకుండా, సత్ప్రవర్తన నిమిత్తం కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. పోలీసు సిబ్బంది ఎస్.చిన్నయ్య, కె.రమేష్‌బాబు, వై.రాజు, ఆర్‌కే సత్యనారాయణ పాల్గొన్నారు.

దేవునిపై ప్రేమతో ఉండాలి

గోపాలపురం: దేవునిపై ప్రేమ కలిగి ఉండాలని తద్వారా ప్రతి మనిషి ఉన్నతికి దేవుడు సహకరిస్తాడని ఏలూరు మేత్రాసన వికార జనరల్ ఫాదర్ బాల అన్నారు. వేళ్లచింతలగూడెం ఆర్‌సీఎం చర్చి 25వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏలూరు పీఠాధిపతి బాల మాట్లాడారు. అనంతరం చర్చి ఫాదర్ విజయ ప్రసాద్‌ను సత్కరించి దివ్య బలిపూజ, అన్నసమారాధన నిర్వహించారు. ఈకార్యక్రమంలో తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల పీఠాధిపతులు గోరీపటం, గుండుగొలను, పంగిడి, జంగారెడ్డిగూడెం ఫాస్టర్లు జాన్ పీటర్, జయప్రకాష్, అమృతరాజు, కళాజ్ విశ్వాసులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు

గోపాలపురం: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయని ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో కంటే ఆసుపత్రిలో సౌకర్యాలు పెరగాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు, సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు డాక్టర్ ఎం.శోభారాణి తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ముల్లంగి శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు పెనుగొండ బాలాజీ, గెల్లా శ్రీను డాక్టర్లు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల ఆందోళన

నిడదవోలు : ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఒకటిని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో టీడీపీ సీనియర్ నాయకుడు కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం నాయకులు రాస్తారోకో చేపట్టారు.

సంక్షేమమే ఊపిరిగా జగనన్న పాలన

- వైఎస్సార్ సీపీ నాయకుడు పల్లారావు
- కొత్త పింఛన్ల పంపిణీ

నిడదవోలు రూరల్: రాష్ట్ర ప్రజల సంక్షేమమే ఊపిరిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు అన్నారు. నూతనంగా మంజూరైన పింఛన్లను తిమ్మరాజుపాలెంలో పల్లారావు, సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ పడాల రంగారావు, సొసైటీ అధ్యక్షుడు యాళ్ల రామారావు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్లారావు మాట్లాడుతూ వైఎస్సార్ పెన్షన్ కానుక ఎంతో మంది అభాగ్యులకు ఆసరాగా నిలుస్తూ లక్షలాది పేద కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతోందన్నారు. సమిశ్రగూడెంలో వైఎస్సార్ సీపీ గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్, విజ్జేశ్వరంలో సర్పంచ్ తిక్కా శ్రీనివాస్, మునిపల్లిలో ఏఎంసీ చైర్మన్ వెలగన పోలయ్య, సర్పంచ్ వెలగన నరేష్, పెండ్యాలలో సర్పంచ్ అన్నవరం, కంసాలిపాలెంలో సర్పంచ్ కొండపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ మలిశెట్టి వరప్రసాద్‌లు లబ్ధిదారులకు నూతన పింఛనుకార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

చాగల్లు: మార్కొండపాడులో కొత్తగా మంజూరైన పింఛన్లను ఎంపీపీ మట్టా వీరాస్వామి గురువారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ పేదవాడి గుండెల్లో సంక్షేమానికి చిరునామాగా సీఎం వైఎస్ జగన్ నిలుస్తారని అన్నారు. గంగిశెట్టి చిన్నా, పెదపాటి వెంకటరమణ, ఉప్పులూరి హరి, మట్టా శంకుతల, చిన్నం చంద్రశేఖర్, ఏలూరి సునిల్, బొర్రా వెంకట్రావు, కంచుమర్తి రాములు, శ్రీకాకుళపు శివ తదితరులు పాల్గొన్నారు.



సమిశ్రగూడెంలో పింఛను అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది

వసంతవాడ వెళ్లి.. పింఛను అందించి..

నిడదవోలు రూరల్: గోపవరం చెందిన గ్రామానికి చెందిన వృద్ధురాలు రామిశెట్టి సుబ్బమ్మ అనారోగ్యంతో బాధపడుతూ పశ్చిమ గోదావరి జిల్లా పెదపాడు మండలం వసంతవాడలో ఉన్న తన కుమార్తె వద్ద ఉంది. దీంతో గోపవరానికి చెందిన వలంటీర్ దర్శిపూడి దుర్గాప్రసాద్ తన క్లస్టర్ పరిధిలో ఉన్న సుబ్బమ్మకు వరుసగా రెండో నెల అక్కడకు వెళ్లి వృద్ధాప్య పింఛను రూ.2,750 నగదును అందించాడు. వలంటీర్‌ను పలువురు అభినందించారు.

ఆసుపత్రికి వెళ్లి..

నల్లజర్ల: అనంతపల్లికి చెందిన వలంటీర్లు ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధులకు పింఛను అందించారు. గేపూరి సత్యవతి ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వలంటీర్ రమ్యశ్రీ అక్కడకు వెళ్లి ఆమెకు పింఛను నగదు అందించారు. రాజమహేంద్రవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వల్లాల గంగాభవానీకి వలంటీర్ చిత్రి సతీష్‌కుమార్ పింఛను అందించారు.



వేగేశ్వరపురంలో పింఛన్లు అందజేస్తున్న సర్పంచ్

వేగేశ్వరపురంలో...

తాళ్లపూడి: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పింఛను అందజేస్తోందని సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు అన్నారు. వేగేశ్వరపురం సచివాలయం వద్ద పింఛను వారోత్సవాల్లో భాగంగా కొత్తగా మంజూరైన 18 మందికి సర్పంచ్ పింఛను నగదు అందజేశారు. గజ్జరంలో సర్పంచ్ గండి రాంబాబు చేతుల మీదుగా 18 మందికి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు డీఎస్‌సీ శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు గన్నిన రత్నాజీ, వల్లభని శ్రీహరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యలో డిజిటల్ విప్లవం



వేలివెన్ను ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు

- ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు
- విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ఉండ్రాజవరం: విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్ కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యలో డిజిటల్ విప్లవం తీసుకొచ్చారని ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు అన్నారు. వేలివెన్ను ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు గురువారం ఆయన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని, విద్యార్థులందరూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. 2025 విద్యా సంవత్సరంలో సీబీఎస్‌ఈ విధానంలో ఇంగ్లీషు మీడియంలో పదో తరగతి పరీక్ష రాసేలా విద్యార్థులను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో మొత్తం 2,245 ట్యాబ్‌లు మంజూరయ్యాన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, ఎంపీపీ పొలాటి యల్లారేశ్వరీ, ఎంఈఓ పీవీఎస్ నాగరాజు, వైస్ ఎంపీపీ చెట్టే నవీన్, వేలివెన్ను, కాల్ధారీ సొసైటి అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణబ్రహ్మానందం, అబ్బిన రాంబాబు, పాఠశాల హెచ్‌ఎం ఎం.వెంకటపతి రావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉప్పుటూరి పద్మావతి, మండల, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

కొవ్వూరు: ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతాలు పెంచాలని కోరుతూ 108 సిబ్బంది రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనితకు బుధవారం రాత్రి వినతి పత్రం సమర్పించారు. ఈఎంటీలకు రూ.30వేలు, పైలెట్‌లకు రూ.28వేలు చొప్పున పెంచాలని, ప్రభుత్వ నియామకాల్లో ఈఎంటీ, పైలెట్‌లకు వెయిటేజీ మార్కులు ఇవ్వాలన్నారు. ఈఎంఎస్ సంస్థ నిర్వహణ బాధ్యతను స్వీకరించిన తర్వాత అనేక మందిని విధుల నుంచి తొలగించిదని, వారందరిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎస్.మహేష్, ప్రధాన కార్యదర్శి కేవీపీ నరసింహారావు, కోశాధికారి ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



హోం మంత్రి వనితకు వినతిపత్రం అందజేస్తున్న 108 సిబ్బంది

పొగాకు సాగుపై రైతులకు అవగాహన



పొగాకు తోటలను పరిశీలిస్తున్న పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ప్రసాద్, సిబ్బంది

దేవరపల్లి: పురుగు మందులు, రసాయనిక ఎరువుల అవశేషాలు లేని పొగాకును పండించాలని పొగాకు బోర్డు రీజనల్ మేనేజరు జీఎల్‌కే ప్రసాద్ రైతులకు సూచించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని దేవరపల్లి, కొయ్యలగూడెం, కొయ్యలగూడెం వేలం కేంద్రాల పరిధిలోని పలు గ్రామాల్లో పొగాకు తోటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణంలో రైతులు పంటపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గ్రేడింగ్ అధికారి వి.శివకుమార్, ఐటీసీ కంపెనీ ప్రతినిధి ఎల్. యశ్వంత్ కుమార్, జీపీఐ కంపెనీ ప్రతినిధి బి.రవి, పీఎస్‌ఎస్ కంపెనీ ప్రతినిధి టి.జీతారామరాజు, క్షేత్రస్థాయి అధికారులు కె.హరేరామ్, వేలం కేంద్రం రైతు సంఘం అధ్యక్షులు కరుటూరి శ్రీనివాస్, కరుటూరి రేరత్‌బాబ ఉ, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలికిచెర్లలో 'పొలంబడి'

నల్లజర్ల: శాస్త్రీయతను పంచి, దిగుబడి పెంచేలా సాగు విధానంలో లోపాలను తెలియజేస్తూ, ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ పొలంబడి కార్యక్రమాలను నిర్వహిస్తోందని వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ తెలిపారు. గురువారం ఆయన తెలికిచెర్లలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ రబీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 10 గ్రామాల్లో పొలంబడులు నిర్వహిస్తున్నామన్నారు. మొక్కజొన్న విత్తనశుద్ధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమలంఓ వ్యవసాయ సహాయకులు టి.హేమంత్, వీహెచ్ఏ సురేష్, రైతులు పాముల నాగేశ్వరావు, వరి శ్రీను, వరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్‌లో ప్రీతినాగశ్రీకి బంగారు పతకం



ప్రీతినాగశ్రీని అభినందిస్తున్న అవంతీ ఫౌండేషన్ చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్, డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ

కొవ్వూరు: జలంధర్‌లో డీఏవీ స్కూలు నేషనల్ గేమ్స్ నిర్వహించిన జాతీయస్థాయి అండర్–19 వాలీబాల్ పోటీల్లో కొవ్వూరు డీఏవీ పాఠశాల విద్యార్థి కొయ్యల ప్రీతినాగశ్రీ బంగారు పతకం సాధించింది. సౌత్ జోన్ జట్టులో ఈమె ప్రాతినిధ్యం వహించింది. గురువారం విద్యార్థినిని అవంతీ ఫీడ్స్ చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్, డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ అభినందిచారు. వాలీబాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కొయ్యల ప్రసాద్, గౌతమీ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పరిమి హరిచరణ్, సూరపనేని చిన్నిలు, అవంతీ డైరెక్టర్ వెంకట సంజీవ్, ప్రాజెక్టు డైరెక్టర్ కావ్య, డీఏవీ ప్రిన్సిపల్ బి.నాగేంద్ర రాజు, పీడీలు బి.కళ్యాణి, కె.జోగినాథం ఉన్నారు.

ఆదిశంకరాచార్యుల వేదాలను ప్రామాణికంగా తీసుకోవాలి

చాగంటి కోటేశ్వరరావు

దేవరపల్లి: ఆదిశంకరాచార్యుల వేదాలను ప్రామాణికంగా తీసుకోవాలని ప్రముఖ ప్రవచకులు చాగంటి కోటేశ్వరరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు. దేవరపల్లిలోని సద్గురు ఆదిశంకరాచార్యుల మందిరం వద్ద గురువారం మందిర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంకరాచార్యుల చరిత్రను ప్రవచనం చేశారు. సాయంత్రం 6.25 గంటల నుంచి రాత్రి 8.10 గంటల వరకూ ప్రవచనాలు చేసి భక్తులను ఆకట్టుకున్నారు. శంకరాచార్యుల చరిత్ర మహాసముద్రం వంటిదని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతంలో శంకరాచార్యుల మందిరం నిర్మించడం అభినందనీయమన్నారు. శంకరుడు మృత్యువుకు మృత్యుడని అన్నారు. జ్ఞానమిచ్చిన గురువు తండ్రితో సమానమని ఆయన తెలిపారు. లోకంలో శుభాలు జరగడానికి ఆదిశంకరాచార్యులు భారతదేశం అంతా పర్యటించి, నాలుగు దిక్కున నాలుగు పీఠాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. శంకరాచార్యుల సౌందర్యలహరి శ్లోకాలపై నేటికి విదేశాల్లో పరిశోధనలు జరుగుతున్నాయని, భగంతునిపై నిమగ్నమై ఉండాలని ఆయన భక్తులకు సూచించారు. ఏ గురువులేనివారు శంకరాచార్యుని విగ్రహాన్ని పూజా మందిరంలో ఉంచి పూజా చేస్తే చేయి పట్టుకుని నడిపిస్తాడని ఆయన తెలిపారు. ఆలయ కమిటీ చాగంటి కోటేశ్వరరావుకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. తొలుత మందిరంలో శంకరాచార్యులను ఆయన దర్శించుకున్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు హాజరై కోటేశ్వరరావు ప్రవచనాలను శ్రద్ధగా ఆలకించారు.



దేవరపల్లిలో ప్రవచనం చేస్తున్న చాగంటి



ప్రవచన కార్యక్రమానికి హాజరైన జనం

టేకు కలప పట్టివేత

గోపాలపురం: టేకు కలప తరలిస్తున్న వ్యాన్‌ను గోపవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున పట్టుకున్నట్టు రాజమండ్రి ఫారెస్ట్ రేంజ్ అధికారి టి.సత్యనారాయణ తెలిపారు. వాటి విలువ సుమారు రూ.4లక్షలు ఉంటుందన్నారు. ఆ టేకు దిమ్మలను రాజమండ్రి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించి, ఆవ్యక్తిని అరెస్టు చేసినట్టు రేంజర్ తెలిపారు. ఈ దాడుల్లో ఫారెస్ట్ అధికారులు డీఆర్‌ఓ కె.శ్రీనివాసరావు, బీట్ అధికారులు ఎంబీఎస్ కార్తీక్, వై.శ్రీను పాల్గొన్నారు.



ఫారెస్టు అధికారులు పట్టుకున్న టేకు దిమ్మలు

ఓటర్ల తుది జాబితా విడుదల

నల్లజర్ల: ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలంలో ఓటర్ల తుది జాబితాను గురువారం తహసీల్దారు కార్యాలయంలో విడుదల చేశారు. మండలంలో బూత్ లెవల్ అధికారులు తమ పరిధి ఓటర్ల జాబితా ప్రదర్శించాలని తహసీల్దార్ మక్బూల్ ఆలీ ఆదేశించారు. మండలంలో మొత్తం ఓటర్లు 66041 కాగా ఇందులో పురుషులు 32,743, స్త్రీలు 33,655, ఇతరులు ముగ్గురు ఉన్నారు.

సంక్షిప్తంగా..

దివ్యాంగులకు ఆర్థిక సాయం

తాళ్లపూడి: చిడిపికి చెందిన దేవోక్తి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో బెంగళూరులో ఏర్పాటు చేసిన కృత్రిమ అవయవాల శిబిరానికి వెళుతున్న 25 మంది దివ్యాంగులకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం గురువారం ఆర్థిక సాయం అందింది. మండల మానవత స్వచ్ఛంద సంస్థ తరుపున రూ.5 వేలు సంస్థ అధ్యక్షుడు జె.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. మానవత సభ్యులు విచంద్రయ్య, అప్పన చందర గుప్త, దోవోక్తి సోషల్ సర్వీస్ సభ్యులు ప్రత్తిపాటి అబెద్నెగో, గుమ్మడి వీర్రాజు, అనపర్తి రాజు తదితరులు పాల్గొన్నారు

ఇనుప గడ్డర్‌ను తొలగించాలని నిరసన

నిడదవోలు రూరల్: విజ్జేశ్వరం బ్యారేజ్ వద్ద ధవళేశ్వరం భారీ వాహనాల రాకపోకలను నిషేధించేందుకు ఏర్పాటు చేసిన ఇనుప గడ్డర్‌ను తొలగించాలని దళిత ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు చోళ్ల రాజు ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. గతంలో గడ్డర్ ఎత్తులో ఏర్పాటు చేయడంతో స్కూలు బస్సులతో పాటు ఇతర చిన్న వాహనాలు వెళ్లేందుకు అవకాశం ఉండేదని, ఇటీవల గడ్డర్‌ను తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయడంతో ప్రయాణికులందరూ ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి గడ్డర్ ఎత్తులో ఏర్పాటు చేయాలని దళిత నాయకులు కోరారు.

ధ్యానంతోనే సమస్యల పరిష్కారం

చాగల్లు: సమస్యలను అధిగమించాలంటే ధ్యానం ద్వారానే సాధ్యమవుతుందని సీనియర్ పిరమిడ్ మాస్టర్ బి.శ్రీనివాసరావు అన్నారు. ఎస్.ముప్పవరంలో గురువారం నిడదవోలు పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూమెంట్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసరావు మాట్లాడుతూ మనిషిగా మన గురించి మనం తెలుసుకోవాలంటే ధ్యానం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ధ్యానంతో ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. నిడదవోలు పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఏంఎ ప్రసాద్ మాట్లాడుతూ ధ్యానం సర్వ రోగ నివారిణీ, ధ్యానం సత్యజ్ఞాన ప్రసాదిని, సకల భోగాల ప్రసాదిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.గంగాభవానీ, బి.సత్యనారాయణ, ఎం.విజయలక్ష్మి, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిడదవోలులో జైన్ల ర్యాలీ

నిడదవోలు: జార్ఖండ్ రాష్ట్రంలో జైనుల ప్రాచీన పవిత్ర తీర్థయాత్ర ప్రాంతమైన శిఖర్జిని జార్ఖండ్ ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా ప్రకటించడాన్ని నిరసిస్తూ పట్టణంలో జైన్లు నిరసన తెలిపారు. గురువారం పట్టణంలో జైన్ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన సెంటర్ల గుండా ప్లకార్డులు ప్రదర్శిస్తూ జార్ఖండ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దారు కార్యాలయం వద్దకు చేరుకుని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

వలంటీర్ల నియామకానికి ఇంటర్వ్యూలు

ఉండ్రాజవరం: మండలంలో ఖాళీగా ఉన్న 12 గ్రామ వలంటీర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు ఎంపీడీఓ ఎ.శ్రీనివాసు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో ఖాళీగా ఉన్న ఉండ్రాజవరం–4, సత్యవాడ–3, పాలంగి–1, వెలగదుర్రు–1, వేలివెన్ను–1, సూర్యారావు పాలెం–1, పసలపూడి–1 మొత్తం 12 పోస్టులకు 17 మంది హాజరైయారని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలను ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ ముత్యం వీరాస్వామి నాయుడు నిర్వహించారు.

పీహెచ్‌సీ పరిశీలన

నిడదవోలు రూరల్: సమిశ్రగూడెం పీహెచ్‌సీకి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ (ఎన్‌క్యూఏఎస్) సర్టిఫికెట్ రావడంతో ఎమ్మెల్యే జి.శ్రీనివాసునాయుడు తనయుడు వరుణ్‌సాయి గురువారం పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి ఎ.అమరేంద్ర, వైఎస్సార్ సీపీ నాయకులు దేశాబత్తుల నాగప్రసాద్, వడల భీమారావు, సిబ్బంది ఉన్నారు.

సారా కేసులో ఇద్దరి అరెస్టు

కొవ్వూరు: చాగల్లు మండలం చిక్కాల గ్రామంలో సారా కేసులో ఇద్దరు వ్యక్తులను గురువారం అరెస్టు చేసినట్టు ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ వీటీవీపీ సత్యనారాయణ తెలిపారు. చిక్కాలకు చెందిన కాసాని వెంకట్రావు, కాసాని నాగ వీరశంకర్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు నిడదవోలు కోర్టుకి తరలించినట్టు తెలిపారు. వీరి నుంచి 30 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు తెలిపారు. ఎస్సై జి.బసంతి, ఏఎస్సై ధర్మరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారని సీఐ తెలిపారు.